## రేణు స్వరూప్‌కు 2017 నేషనల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ అవార్డు

బయో టెక్నాలజి డిపార్ట్‌మెంట్ సీనియర్ అడ్వయిజర్ డా॥ రేణు స్వరూప్‌కు 2017 నేషనల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ అవార్డు లభించింది. మెంటార్ (గవర్నమెంట్) కేటగిరిలో ఈ అవార్డు దక్కింది. రేణు స్వరూప్ ప్రభుత్వరంగ సంస్థ అయిన బయో టెక్నాలజి ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ ఎండీగా కూడా వ్యవహరిస్తున్నారు.

## హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఆర్కియాలజీ సదస్సు

తెలంగాణ పురావస్తు శాఖ 2017 జనవరి 18, 18, 20 తేదీలలో మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఆర్కియాలజీ సదస్సు నిర్వహించాని నిర్ణయించింది. తెలంగాణ వారసత్వ సంపదను ప్రపంచానికి చాటిచెప్పడమే ఈ సదస్సు నిర్వహణ ఉద్దేశమని ఆ శాఖ వెల్లడించింది.

## బంగ్లాదేశ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సురేంద్రకుమార్ సిన్హా రాజీనామా

బంగ్లాదేశ్ మొట్టమొదటి హిందూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సురేంద్రకుమార్ సిన్హా తన పదవికి రాజీనామా చేశారు. ఆయన అవినీతి, అక్రమ నగదు చలామణి ఆరోపణల్ని ఎదుర్కొంటున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన కీలకమైన తీర్పు విషయంలో ప్రభుత్వంతో వివాదం మొదయ్యాక సుమారు నెల రోజుల క్రితం ఆయన సెలవుపై విదేశం వెళ్లారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తు అభిశంసనలో పార్లమెంటు కున్న అధికారాన్ని రద్దు చేస్తూ ఆయన తీసుకున్న నిర్ణయంపై ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. ఆ మేరకు 16వ రాజ్యాంగ సవరణను ఆయన కొట్టి వేశారు. జస్టిస్ సిన్హా 2018 జనవరి 31న పదవీ విరమణ చేయాల్సి ఉంది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అబుల్ వాహబ్ మియాహ్ నియమితులయ్యారు.

## 23 పార్టీలతో ముషారఫ్ కొత్త కూటమి 'పాకిస్థాన్ అవామీ ఇత్తెహాద్'

పాకిస్తాన్ మాజీ నియంత పర్వేజ్ ముషారఫ్ 28 పార్టీలతో కలిసి పాకిస్థాన్ అవామీ ఇత్తెహాద్ (పీఏఐ) పేరుతో కొత్త కూటమిని ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షునిగా ముషారఫ్, ప్రధాన కార్యదర్శిగా ఇక్బాల్ దర్ వ్యవహరిస్తారు. పర్వేజ్ ముషారఫ్ ప్రస్తుతం దుబాయ్‌లో ఉంటున్నాడు.

## నోరి దత్తాత్రేయుడుకు లివింగ్ లెజెండ్ ఇన్ క్యాన్సర్ ట్రీట్‌మెంట్ అవార్డు

ప్రముఖ క్యాన్సర్ చికిత్సా నిపుణుడు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ) ట్రస్టు బోర్డు సభ్యులు డా॥ నోరి దత్తాత్రేయుడు లివింగ్ లెజెండ్ ఇన్ క్యాన్సర్ ట్రీట్‌మెంట్ అవార్డు స్వీకరించారు. బెంగళూరులో నిర్వ హించిన అఖిల భారత క్యాన్సర్ కాంగ్రెస్ సదస్సులో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు.

## ఉమంగ్ యాప్‌లో EPFO సేవలు

కేంద్ర, రాష్ట్ర, స్థానిక విభాగాలకు సంబంధించిన సేవలను అందించే ఉమంగ్ యాప్ ద్వారా ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ(EPFO) సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ యాప్ ద్వారా EPFO చందాదారులు తమ పాస్‌బుక్‌ను సరిచూసుకోవటంతో పాటు పింఛను ఉపసంహరణ, పాక్షిక ఉపసంహరణ సేవలను పొందవచ్చు. ఇంతకు ముందు గూగుల్ ప్లేలోని M-EPF యాప్ ద్వారా పాస్‌బుక్, జమ మొత్తాలను తెలుసుకోవటానికి వీలుండేది. ఉమంగ్ ద్వారా EPF సేవలు అందుబాటులోకి రావటంతో M-EPF సేవలు నిలిపివేశారు. EPFO చందాదారులు ఉమంగ్ యాప్‌ను మాత్రమే వినియోగించుకోవాల్సి ఉంటుంది.

UMANG-Unified Mobile Application for New Age Governance
EPFO-Employees' Provident Fund Organisation

## శివానీకి వరల్డ్ కింగ్ గోల్డెన్ డిస్క్ అవార్డు

ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన చిన్నారి విలువిద్య క్రీడాకారిణి(ఆర్చర్) చెరుకూరి డాలీ శివానీని వరల్డ్ కింగ్ గోల్డెన్ డిస్క్ అవార్డు-2018 లభించింది. మూడు ఖండాల నుంచి విచ్చేసిన 10 మందిలో ఐదేళ్ల శివానీ అత్యంత పిన్నవయసు విలువిద్య క్రీడాకారిణిగా ఎంపికైంది. ప్రపంచ రికార్డుల సమాఖ్య, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డులు సంయుక్తంగా 2017 నవంబర్ 11న న్యూఢిల్లీలో ఏర్పాటుచేసిన వరల్డ్ కింగ్ గోల్డెన్ డిస్క్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో శివానీకి పురస్కారం అందజేశారు.

## బాలల హక్కుల వారోత్సవం 'హౌస్లా 2017'

కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ 2017 నవంబర్ 16 నుంచి 20 వరకు బాలల హక్కుల వారోత్సవం 'హౌస్లా 2017'ను నిర్వహించనుంది.

నవంబర్ 14న జాతీయ బాలల దినోత్సవం మరియు నవంబర్ 20న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుంచి 20 వరకు బాలల హక్కు వారోత్సవం నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా చిన్నారులకు పెయింటింగ్, క్రీడలు, వక్తృత్వం తదితర అంశాల్లో పోటీలు నిర్వహిస్తారు.

## హర్యానాలో నోటి ఔషధం ద్వారా హెపటైటిస్-సి చికిత్స

దేశంలో నోటి ఔషధం ద్వారా హెపటైటిస్-సి రోగులకు చికిత్స చేసే విధానాన్ని అవలంభించిన మొదటి రాష్ట్రంగా హర్యానా నిలిచింది. రూ.28,000 నుంచి రూ.30,000 వరకు విలువ హెపటైటిస్-సి నోటి ఔషధాన్ని హర్యానా ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది.

## తెలంగాణలో రెండో అధికారిక భాషగా ఉర్దూ

తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఉర్దూను రాష్ట్ర అధికారిక భాషగా ప్రకటించారు. ఇప్పటి నుంచి రాష్ట్రంలోని ప్రతి ఆఫీసులో ఉర్దూ మాట్లాడే అధికారి ఉంటారు. ప్రజల నుంచి ఉర్దూలో వచ్చే ఫిర్యాదు స్వీకరించి వాటికి ప్రత్యుత్తరం ఇవ్వడానికి ప్రభుత్వం 60 రోజుల్లో అన్ని కార్యాయాల్లో ఉర్దూ అధికారులను నియమించనుంది. దీంతోపాటు అన్ని పోటీ పరీక్షలు ఉర్దూలో కూడా నిర్వహిస్తారు.

## నేపాల్ మాజీ ప్రధాని కీర్తి నిధి బిస్టా మృతి

నేపాల్ మాజీ ప్రధానమంత్రి కీర్తి నిధి బిస్టా 2017 నవంబర్ 11న ఖాట్మండ్‌లో మృతి చెందారు. కీర్తి నిధి బిస్టా 1969`70, 1971`73, 1977`79 మధ్య నేపాల్ ప్రధానిగా పని చేశారు.

## ఫిలిప్పీన్స్‌లో తూర్పు ఆసియా సదస్సు

ఫిలిప్పీన్స్‌లోని ఏంజెల్స్‌లో 2017 నవంబర్ 13 నుంచి 14 వరకు 12వ తూర్పు ఆసియా సదస్సు నిర్వహించారు.

ఆసియా-పసిఫిక్ ప్రాంతపు 18 దేశాల్లో శాంతి, భద్రత కొరకు తూర్పు ఆసియా సదస్సును ఏర్పాటు చేశారు.

ఇందులో 10 ఆసియాన్ దేశాలు కూడా సభ్యత్వం కలిగి వున్నా యి

తూర్పు ఆసియా సదస్సు సభ్య దేశాలు

1. బ్రూనై దారుసలాం
2. కంబోడియా
3. ఇండోనేషియా
4. లావో పీడీఆర్
5. మలేషియా
6. మయన్మార్
7. సింగపూర్
8. థాయిలాండ్
9. ఫిలిప్పీన్స్
10. వియత్నాం
11. ఆస్ట్రేలియా
12. చైనా
13. భారతదేశం
14. జపాన్
15. న్యూజిలాండ్
16. కొరియా రిపబ్లిక్
17. రష్యన్ ఫెడరేషన్
18. అమెరికా

www.prafulstu.com